:: "శ్రీమద్రామాయణం – **బా ల కాం డ** – సకలసంపత్ప్రదం" ::

:: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల సంకీర్తన – **15.09.2021** ::

:: గానం :- శ్రీమతి ఆర్.జి. శోభారాజ్, ఆస్థాన విద్వాంసురాలు, తి.తి.దే. ::

**01.** పల్లవి : గడ్డపార మింగితే నాఁకలి దీరీనా ~~ఈ~~- ।
వొడ్డిన భవము దన్ను వొడ కమ్ముఁగాక ॥ ॥ గడ్డపార ॥

**02.** చరణం : చించుక మిన్నులఁ బారే చింకలను బండిఁ గట్టి ।
వంచుకొనే మన్న నవి వసమయ్యీనా ।
యెంచరాని ఇంద్రియముఁ లెవ్వరికి నేల చిక్కు ।
పొంచి పొంచి వలపుల బొండఁబెట్టుఁగాక ॥ ॥ గడ్డపార ॥

**03.** చరణం : మంటమండే యగ్గి దెచ్చి మసిపాఁత మూఁటగట్టి ।
ఇంటిలోన దాఁచుకొన్న నిఁతవయ్యీనా ।
దంట మమకార మిట్టే తన్నునేల సాగనిచ్చు ।
బంటుఁజేసి ఆసలనే పారఁదోసుఁగాక ॥ ॥ గడ్డపార ॥

**04.** చరణం : పట్టరాని విషముల పాముఁ దెచ్చి తలకిందఁ ।
బెట్టుకొన్నా నఁది మందపిలి వుండీనా ।
వెట్ట సంసార మిది వేంకటేశుఁ గొలువని- ।
వట్టి మనుజుల పెడవాడఁ బెట్టుఁగాక ॥ ॥ గడ్డపార ॥

\- - -